# శ్రీ అయ్యప్ప స్వామి అన్నదాన సేవా సమితి

(రిజిష్టర్డ్ నెం. 31/2002)

11-102, శ్రీ సాయి సుబ్రమణ్య సదనం, ఇంద్రపాలెం, కాకినాడ 533006

ఫోన్ నెం: 0884-2376603, 9848162057

www.sasass.net, www.sasasskakinada.wordpress.com

Email: info.sasass@gmail.com


## *అన్ని దానములలో కెల్లా గొప్పది అన్నదానం - సన్నిధానంలో అన్నదానం పుణ్యదానం*

### సేవానిరతి గల అయ్యప్ప భక్తులకు ఆహ్వానం

### సేవాదళంలో చేరండి! స్వామి సన్నిధానంలో జరుగు అన్నదానంలో పాల్గొనండి!!

గత కొన్ని సంవత్సరాలుగా శ్రీ అయ్యప్పస్వామి సన్నిధానంలో మకరజ్యోతి సందర్భంగా ప్రతీ ఏడాది జనవరి 11 వ తేదీ నుంచి 14 వ తేదీ వరకు అన్నదానము చేయుచున్నాము. స్వామివారి కృప వలన ఇప్పటి వరకు ఎటువంటి ఆటంకములు లేకుండా ఈ కార్యక్రమం సజావుగా సాగుతున్నది. ఈ కార్యక్రమాన్ని మరింత మెరుగుపరచడం కోసం అన్నదాన సమయంలో తగిన సేవ చేయడానికి ఓ సేవాదళం ఏర్పరచాలని సంకల్పించాము. సేవానిరతి గల అయ్యప్ప భక్తులను ఈ సేవాదళంలో చేరవలసిందిగా ఆహ్వానిస్తున్నాము.

సేవాదళం లోని సభ్యుల సేవలను, కాకినాడ లోను, శబరిమలలోను వినియోగించుకుంటాము. ఎంపికైన ప్రతి సభ్యుడికి ఓ ఫోటో గుర్తింపు కార్డు ఇవ్వబడుతుంది. సేవలో ఉన్నంత సేపు వారు ఆ కార్డుని అందుబాటులో ఉంచుకోవాలి. సేవాదళం సభ్యులకు రెండు పూటల ఉచితంగా భోజనం ఏర్పాటు చేస్తాము. వీలైనంత మేరకు బస కూడా ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తాము. అన్నదాన కార్యక్రమం ముగిసాకా, సేవాదళం సభ్యులకు స్వామి వారి కాలెండర్, అరవాన్న ప్రసాదం ఉచితంగా ఇవ్వబడును.

శబరిమల వెడుతున్నది కేవలం స్వామివారి దర్శనానికే కాదు, వందలాది స్వాములకు అన్నదానం చేయడం అనే బృహత్తర కార్యక్రమంలో పాల్గొనడానికి కూడా అనే ముఖ్య విషయాన్ని గుర్తుంచుకోవాల్సి ఉంటుంది. శబరిమలలో ఎదురయ్యే అసౌకర్యాల గురించి ఎక్కువగా ప్రస్తావించకుండా, లభించిన సౌకర్యాలను బృందంలోని ఇతర స్వాములతో పంచుకోవాల్సి ఉంటుంది.

**సేవాదళంలో చేరే విధానం:**

సేవాదళంలో చేరదలచినవారు నియమాలను స్పష్టంగా తెలుసుకుని చేరాలి. ఇటీవలి కాలం నాటి రెండు పాస్‌పోర్టు ఫోటోలు, సభ్యత్వ రుసుం చెల్లించి దరఖాస్తు పూరించి, సంస్థకి అందజేయాలి. సభ్యత్వ రుసుము నెలకి 10 రూపాయలు. ప్రతీ నెలా కట్టవచ్చు లేదా మొత్తం ఏడాది రుసుము ఒకేసారి చెల్లించవచ్చు. సంస్థ ఆశయాలకు వ్యతిరేకంగా నడుచుకున్నా, సంస్థ గురించి చెడుగా ప్రచారం చేసినా, తక్షణమే, ఎటువంటి ముందస్తు సమాచారము లేకుండా సభ్యత్వం రద్దు చేయబడుతుంది. మూడు నెలల పాటు సభ్యత్వ రుసుం చెల్లించకపోతే, సభ్యత్వం రద్దయిపోతుంది. దీనిపై ఎటువంటి ఉత్తరప్రత్యుత్తరాలకు తావుండదు. సేవాదళం నుంచి తొలగించబడిన వారు, విరమించుకుందామనుకునే వారు తమ గుర్తింపు కార్డుని సంస్థకి అప్పగించాలి.

**నియమావళి**

- అన్ని కులాలకు, మతాలకు అతీతంగా రాష్ట్రంలోని ఏ ప్రాంతం వారైనా ఈ సేవాదళంలో చేరవచ్చు
- అహంభావం లేకుండా, సేవాదృక్పథం కలిగి ఉండడం తప్పనిసరి. సంస్థనుంచి ఎటువంటి పారితోషికమూ ఆశించరాదు. అయ్యప్ప భక్తుల సేవయే, అయ్యప్ప సేవగా భావించి నిస్వార్థంగా సేవ చేసేందుకు సంసిద్ధులై ఉండాలి
- సేవాదళం లోని సభ్యులు సంస్థ ఆశయాలకు, ఆదేశాలకు లోబడి పనిచేయాలి
- గురుస్వామి గారు అప్పగించిన బాధ్యతలను తు.చ. తప్పకుండా పాటించాలి
- సర్వకాల సర్వావస్థల యందు సంస్థ అభ్యున్నతికి కృషి చేయాలి
- గురుస్వామి గారి అనుమతి లేకుండా, అన్నదాన కార్యక్రమం జరుగుతున్న ప్రాంతాన్ని విడిచి వెళ్ళకూడదు.

ఓం శ్రీ స్వామియే శరణం శరణం అయ్యప్ప

శ్రీ అయ్యప్ప స్వామి అన్నదాన సేవా సమితి
(రిజిష్టర్డ్ నెం. 31/2002)
11-102, శ్రీ సాయి సుబ్రమణ్య సదనం, ఇంద్రపాలెం, కాకినాడ 533006
ఫోన్ నెం: 0884-2376603, 9848162057
www.sasass.net, www.sasasskakinada.wordpress.com
Email: info.sasass@gmail.com

సేవాదళం సభ్యుల నుంచి సంస్థ ఆశించే సేవలు:

- సంస్థ కార్యక్రమాలకు వారి వారి ప్రాంతాలలో ప్రాచుర్యం కల్పించుట
- అన్నదాన కార్యక్రమం కోసం వారి వారి ప్రాంతాలలో ధన/వస్తు రూపేణా విరాళాలు సేకరించుట, సేకరించిన విరాళాలను సంస్థకి సకాలంలో అందించుట
- సేకరించిన నగదు విరాళాలకి తగిన రసీదులు ఇవ్వవలెను.
- శబరిమలకి బయల్దేరే ముందు నుంచి అక్కడ కార్యక్రమం దిగ్విజయంగా ముగించి తిరిగి స్వస్థలాలకి చేరడానికి మధ్య ఉండే బాధ్యతలను స్పష్టంగా తెలుసుకోవాలి. కొన్ని నిర్దిష్ట బాధ్యతలు:
  - కాకినాడలో రైలు టిక్కెట్లు బుక్ చేయడం
  - అన్నదానం కొరకు తీసుకువెళ్ళే సరుకులను రైలు/బస్‌లో లోడింగ్/అన్‌లోడింగ్‌లో సహకరించుట
  - తెచ్చిన సామానులని 'మెనూ' ప్రకారం వంట వాళ్ళకి ఇచ్చి పదార్థాలు తయారు చేయించడం,
  - కూరలు తరగడం/ చెత్త తీసేయడం
  - వండిన పదార్థాలను వితరణ స్థలానికి చేర్చడం
  - వడ్డన / వితరణచేయడం
  - వితరణ సందర్భంగా ఆహారం కోసం వచ్చిన స్వాములను వరుస క్రమంలో పంపుట
  - అవసరమైతే, వంట పాత్రలు శుభ్రం చేయుట
  - హోమగుండంలో కొబ్బరిచిప్పలు పడవేయుట
  - అరవాన్నం ప్రసాదాల డబ్బాలు కొనడం
- సమయానుసారంగా గురుస్వామి గారు అప్పజెప్పే ఇతర బాధ్యతలు నిర్వర్తించుట

సేవాదళంలో చేరేందుకు ఆసక్తి ఉన్నవారు పై చిరునామాలో సంస్థ కార్యవర్గ సభ్యులను సంప్రదించగలరు.